క్లుప్తంగా

సేంద్రియ సాగుతో మేలు

ఎచ్చెర్ల: రసాయనిక ఎరువులకు బదులుగా సేంద్రియ ఎరువులను వినియోగించి చేసే వ్యవసాయానికి రైతుల ప్రాధాన్యతనివ్వాలని సంజీవని పర్యావరణ పరిరక్షణ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కూన రామం, పండి గోపాలరావు అన్నారు. లావేరు మండలంలోని అదపాక జంక్షన్ వద్దనున్న రామమ్స్ ఆర్గానిక్ ఫార్మింగ్ క్షేత్రాన్ని పరిసర గ్రామాల రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సేంద్రియ పద్ధతుల ద్వారా పండించిన పంటను చూసి రైతులు ఆకర్షితులయ్యాన్నారు. సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. రసాయనాల వల్ల భూములు పాడవ్వడమే కాకుండా ప్రజల ఆరోగ్యానికి హాని కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జిపురం, భీమునిపాలెం, బుడుమూరు, కాళింగపేట గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ కవితల పోటీల్లో రాముడు ప్రథమం


రాముడును అభినందిస్తున్న దృశ్యం

గార: ఆన్‌లైన్ కవితల పోటీల్లో గొర్లెవానిపేట గ్రామానికి చెందిన రిక్క రాముడు ప్రథమ స్థానంలో నిలిచి పురస్కారాన్ని అందుకున్నాడు. కరీంనగర్‌కు చెందిన ఆర్యాణి సకల కళావేదిక, గౌతమేశ్వర సాహితీ సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో అంతర్జాతీయ కవితల పోటీ నిర్వహించారు. గంట వ్యవధిలో రెండు కవితలను రాసి అద్భుతమైన ప్రతిభను కనబరిచినందుకు రాముడు ప్రథమ స్థానం సాధించాడు. కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమంలో స్వర్ణ కంకణంతో పాటు ప్రశంస పత్రాన్ని ఆయా సంస్థలు రాముడుకు అందజేసి అభినందించారు.

పిల్లల సంరక్షణ కేంద్రం ప్రారంభం


పిల్లల సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రధాన న్యాయమూర్తి

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా కోర్టు ప్రాంగణంలో పగటిపూట పిల్లల సంరక్షణ కేంద్రాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మదర్ మౌలానా బుధవారం ప్రారంభించారు. ఈ కేంద్రంలో ఉద్యోగినులు, కోర్టుకు వచ్చే కక్షిదారులు, గృహిణులు తమ చిన్నపిల్లలను ఇక్కడ ఉంచవచ్చు. దీని రూపకల్పనలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కె.వి.రమణ, సీడీపీవో ఝాన్సీ బాయ్, రణస్థలానికి చెందిన అంగన్‌వాడీ టీచర్లు సహకారం అందించారన్నారు. శ్రీకాకుళం జిల్లా అదనపు జిల్లా న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా పోస్టుల భర్తీ

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో 99 అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టుల నియామకాలు పక్కాగా నిర్వహించనున్నట్లు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు చెప్పారు. వర్సిటీలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 27లోపు దరఖాస్తుల స్వీకరణ పూర్తయ్యాక స్క్రీనింగ్ ప్రక్రియ జరగుతుందన్నారు. అభ్యంతరాల స్వీకరణకు గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు సంబంధించి రాష్ట్రం యూనిట్‌గా ఏపీపీఎస్సీ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తుందని చెప్పారు. రిజర్వేషన్ రోస్టర్ అర్హత ఆధారంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో తిరస్కరణకు గురవుతాయని స్పష్టం చేశారు.

టంగుటూరికి ఘనంగా నివాళి


టంగుటూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రంథాలయ సిబ్బంది

శ్రీకాకుళం అర్బన్: ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని శ్రీకాకుళంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి గ్రంథాలయ కార్యదర్శి బి.కుమార్‌రాజు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. గ్రంథాలయ డిప్యూటీ లైబ్రేరియన్ వి.వి.జి.ఎస్.శంకరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

శ్రీకాకుళం పాతబస్టాండ్: సంక్షేమ నిధి స్టాంపు రుసుం పెంపు తక్షణం ఉపసంహరించాలని జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు ఆధ్వర్యంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల పెంచిన రూ.20 స్టాంపు రుసుం రద్దు చేయాలని కోరారు. న్యాయవాదులకు చెల్లించే ఆరోగ్య ఖర్చులకు పరిహారం, మరణానంతరం కుటుంబ సభ్యులకు చెల్లించే బీమా మొత్తం పెంచకుండా రాష్ట్ర బార్ కౌన్సిల్ రూ.20 సంక్షేమ నిధి స్టాంపు రుసుం వసూలు చేయడం తగదన్నారు.

ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం

- మాటకు కట్టుబడే వ్యక్తి సీఎం జగన్
- మంత్రి ధర్మాన ప్రసాదరావు
- వాడాడలో 'గడప గడపకు మన ప్రభుత్వం'


మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

గార: ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. వాడాడ పంచాయతీలో ఎంపీపీ గొండు రఘురామ్ అధ్యక్షతన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నరేళ్లు అవుతుందని, ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు వచామన్నారు. ఈ ప్రభుత్వంలో రైతులకు తోడుగా ఉన్నామని, చిన్న కమతాల రైతులను ఆదుకోవడంలో భాగంగా రైతు భరోసా అందిస్తున్నామన్నారు. రైతులు బాగుండాలన్నదే ముఖ్యమంత్రి సీఎం జగన్‌మోహనరెడ్డి ఆలోచనన్నారు. ప్రభుత్వ విద్యలోనూ చాలా మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రపంచస్థాయి పోటీ పరీక్షలను ఎదుర్కొనేలా సిలబస్‌లో మార్పులు తీసుకొచ్చామన్నారు. పాఠశాలల అభివృద్ధితో పాటు అమ్మఒడి కింద విద్యార్థుల తల్లిదండ్రులకు నిధులివ్వడం జరుగుతుందన్నారు. పుస్తకాలు, షూస్, బ్యాగు, దుస్తులు, నాణ్యమైన భోజనం అందిస్తున్నట్టు వివరించారు. కేవలం చదువు ఒక్కటే సామాజికపరంగా మార్పు చేసేందుకు దోహదం చేస్తోందన్నారు. విద్యారంగానికి పెద్ద


లబ్ధిదారునికి బుక్‌లెట్ అందజేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు

ఎత్తున నిధులను ప్రభుత్వం కేటాయిస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీకి వ్యతిరేకంగా ఓటు వేసిన వారికి కూడా అన్ని ప్రథకాలు అందజేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో కూడా తమ పార్టీకి ఓటు వేయకపోయినా, వైఎస్సార్‌సీపీ జెండా కట్టకపోయినా సంక్షేమ పథకాలు ఆగవన్నారు. ఆకలి, కన్నీరు, పేదరికం, అర్హత ఒక్కటే కొలమానంగా పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు. ఇది కదా గొప్పనాయకత్వమన్నారు. పేదల ఇళ్ల పట్టాల కోసం 12 వేల కోట్ల రుపాయలు ఖర్చుచేసి భూమిని కొనడం జరిగిందన్నారు. ఒక్క శ్రీకాకుళం నియోజకవర్గంలోనే రూ. 500 కోట్లతో భూమిని కొనుగోలు చేసినట్టు చెప్పారు. చంద్రబాబు ఎప్పుడైనా ఒక ఎకరా భూమిని కూడా కొనలేదన్నారు. ఇవాళ పేదలకు కేటాయించిన స్థలాల్లో ఇళ్లు కాదని, ఊళ్లకు ఊళ్లే నిర్మాణం జరుగుతున్నాయన్నారు.

హామీలను అమలు చేయని వ్యక్తి చంద్రబాబు

హామీలిచ్చి అమలు చేయని వ్యక్తి చంద్రబాబు అని మంత్రి ధర్మాన అన్నారు. త్వరలో వస్తున్న ఎన్నికల్లో వచ్చి మాయమాటలు చెప్పి మరలా మోసం చేస్తాడన్నారు. గతంలో మహిళా సంఘాల రుణాలన్నీ మాఫీ చేస్తామని, రైతుల రుణాలు చెల్లిస్తామని చెప్పిన వ్యక్తి తీరా అధికారంలోకి వచ్చాక చేశాడా అని ప్రశ్నించారు. డబ్బులు పంచేస్తున్నాడని, దుబారా చేస్తున్నాడని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు నేనే అమలు చేస్తాననడం కేవలం అధికారం కోసమేనన్నారు. అమ్మఒడి పెంచుతామని, బంగారం ముక్కలిస్తామని చెప్పినా ఆశ్చర్యపడక్కర్లేదన్నారు. చంద్రబాబు పెద్దల పక్షపాతి అని, పేదల కోసం పట్టించుకోడన్నారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు రైతుల కోసం ఏమీ చేయడన్నారు. మేలు చేసే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మళ్లీ అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, సర్పంచ్ సుంకాన సురేష్, శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ డీపీ దేవ్, పార్టీ కనీ్వనర్ పీస శ్రీహరిరావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, అరవల రామకృష్ణ, అందవరపు బాలకృష్ణ, మార్పు పృథ్వీరాజ్, పీస శ్రీహరిరావు, గొండు జయరాం, బిన్నాడ తేజ, చింతనిప్పుల దాసు, గురువు అప్పలనాయుడు, కోట రామారావు, రుప్ప శ్రీనివాసరావు, పొదిలాపు శ్రీరాములు, గుజ్జల అప్పలరాజు పాల్గొన్నారు.

ఓటు కోసం దరఖాస్తులు స్వీకరించండి

- ఆర్డీవో రంగయ్య

శ్రీకాకుళం రూరల్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని రెవెన్యూ డివిజినల్ అధికారి సీహెచ్ రంగయ్య అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరి నుంచి ఓటు కోసం దరఖాస్తు స్వీకరించాలని అధికారులకు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో బుధవారం సమావేశం నిర్వహించారు. గడిచిన నెలలో విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలుంటే డిసెంబర్ తొమ్మిదో తేదీలోగా క్లెయిమ్‌లు స్వీకరించాలని సూచించారు. అలాగే నవంబర్ 4, 5 తేదీల్లో, డిసెంబర్ 2, 3 తేదీల్లో ఓటర్ల జాబితాలో కొత్తగా ఓటర్లు చేర్పించేందుకు ప్రత్యేక శిబిరాలను నిర్వహించనున్నట్టు చెప్పారు. ఆ రోజుల్లో బీఎల్‌వోలంతా వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండి అర్హులు గల ఓటర్లు అందించే ఫారం-6 దరఖాస్తులను స్వీకరించాలన్నారు. అలాగే మరణించిన ఓటర్లను, డబుల్ ఓట్లు ఉన్న వాటిని ఫార్మం-7 పెట్టి తొలగించాలన్నారు. సమావేశంలో శ్రీకాకుళం మండల తహసీల్దార్ ఎస్.వెంకట్రావు, జె.రామారావు, సూపరింటెండెంట్ రాజు, ఎన్నికల డీటీ హేమసుందర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్డీవో రంగయ్య


సమావేశంలో పాల్గొన్న బీఎల్‌వోలు

నేడు పీహెచ్‌సీ నిర్మాణానికి భూమిపూజ

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని కళ్లేపల్లి గ్రామానికి ఇటీవల ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసింది. దీని నిర్మాణ పనులకు రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు గురువారం భూమిపూజ చేయనున్నారు. ఈ విషయాన్ని కళ్లేపల్లి సర్పంచ్ గంగు నరేంద్రకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం చుట్టు పక్కల గ్రామస్తులతో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

అరసవల్లి: శ్రీకాకుళం నగరంలోని పలు ప్రాంతాలకు గురువారం ఉదయం ఎనిమిది నుంచి పది గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆపరేషన్స్ ఈఈ బయ్యన్నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ మరమ్మతు పనుల కారణంగా బలగ, హడ్కో కాలనీ, రిమ్స్ రోడ్డు, వరం కాలనీ, డే అండ్ నైట్ కూడలి, రైతుబజార్, క్రిష్ణా పార్కు, పి.ఎన్.కాలనీ, గాంధీ పార్కు, కిమ్స్ రోడ్డు తదితర ప్రాంతాల్లో సరఫరా నిలిపి వేస్తామని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

శ్రీరామ మందిరం పునః ప్రారంభం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని నక్కవీధి ఉమా జఠలేశ్వరస్వామి దేవాలయం వద్ద గల శ్రీరామ మందిరం పునః ప్రారంభ కార్యక్రమం బుధవారం జరిగింది. మూడు రోజులుగా పూజా కార్యక్రమాలు చేపట్టారు. సీతారామచంద్రమూర్తులకు పూజలు, చిత్రపటం ఆవిష్కరణ, శాంతి హోమం, పూర్ణాహుతి జరిగింది. అనంతరం శ్రీరామ యువజన సంఘం ఆధ్వర్యంలో అర్చకులచే సీతారాముల శాంతి కల్యాణం సంప్రదాయంగా నిర్వహించారు.

ప్రశాంతంగా 'సాక్షి' స్పెల్–బీ

- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు
- సాక్షి మీడియాకు విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళంలో జరుగుతున్న 'సాక్షి స్పెల్–బీ' పరీక్షలు ప్రశాంతంగా సాగుతున్నాయి. సాక్షి మీడియా ఆధ్వర్యంలో ఏటా స్పెల్–బీ, మాథ్స్–బీ కాంటెస్ట్‌లను నిర్వహిస్తూ విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రెండోరోజైన బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక అరసవల్లి రోడ్‌లో ఉన్న శర్వాణి విద్యాలయంలో సాక్షి స్పెల్–బీ కాంటెస్ట్ పరీక్షను నిర్వహించారు. వివిధ కేటగిరీల వారీగా ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. విద్యార్థులు తమ మెదడుకు పదునుపెడుతూ ఉత్సాహంగా పరీక్ష రాశారు. సాక్షి మీడియా గ్రూప్ జిల్లా ప్రతినిధుల పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో శర్వాణి విద్యాలయ సంస్థల అధినేత అంధవరపు సూరిబాబు, కరస్పాండెంట్ ఎ.ఆంజనేయులు, ఎ.ధీర్ఘమణి, కె.త్రినాథ్, డి.రవి, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు సాక్షి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.


సాక్షి స్పెల్-బీ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

శ్రీరాములు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం
- అమరజీవికి ఘనంగా నివాళి


శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మి, సిబ్బంది

శ్రీకాకుళం న్యూకాలనీ: ఆంధ్రరాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములును అందరూ ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్ర్య సాధనతోపాటు ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నతుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని స్థానిక హయాతీ నగరంలో ఉన్న మహాత్మా జ్యోతిభాపూలే ఏపీ వెనుకబడిన రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి అన్నారు. శ్రీరాములు జయంతిని రాష్ట్ర అవతరణ దినోత్సవంగా పాఠశాలలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన జీవిత విశేషాలను విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో సోషల్ టీచర్ ఎస్.దివ్యభవాని, పీఈటీ పి.మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.


శ్రీకాకుళం అర్బన్: గాంధీ మందిరంలో శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు


జి.సిగడాం: పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలి

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళం నగరంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధుల స్మృతివనంతో పాటు గాంధీపార్క్‌లో శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రం సాధించిన పొట్టి శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలని ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు తమ్మన భాస్కర్, జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు మండవిల్లి ఎస్.ఎస్.గుప్త తదితరులు మాట్లాడుతూ.. 58 రోజుల పాటు నిరాహారదీక్ష చేసి తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు శ్రీరాములు అని గుర్తుచేశారు. తెలుగుజాతి కోసం ప్రాణాలు అర్పించిన శ్రీరాములుకు భారతరత్న ఇవ్వడం ఎంతో సముచితమని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. త్యాగాలతో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిఒక్కరు శ్రీరాములు పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి కాపుగంటి సంతోష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పేర్ల మహేష్, ఆర్యవైశ్య సంఘ పెద్దలు మండవిల్లి రవి, మల్లికార్జునరావు, పేర్ల నరసింగరావు, పేర్ల కామరాజు, వాసవి క్లబ్ అధ్యక్షులు సుధాకర్, కార్యదర్శి వి.ఎస్.ఎన్.ఎల్.నరసింహం, తమ్మన జగదీష్, మగటపల్లి మల్లికార్జునరావు, మామిడిపాక వెంకటరావు, మాటూరు దీపక్ ఉన్నారు.

పొట్టి శ్రీరాములు అమరజీవి

జి.సిగడాం: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు ప్రాణాలు త్యాగం చేసి అమరజీవి అయ్యారని వైఎస్సార్‌సీపీ నాయకుడు, న్యాయవాది పేడాడ శ్రీరామ్మూర్తి అన్నారు. మండలంలోని దవళపేట గ్రామంలో బుధవారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ రాష్ట్రం అవతరణ కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు. పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం


రణస్థలం: మరువాడలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: ప్రజారోగ్యానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని మరువాడ గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లోనే సామాన్య ప్రజలకు వైద్యం చేరువ చేస్తున్నామని, స్వల్ప ఆరోగ్య సమస్యలుంటే మందులు అందిస్తున్నామన్నారు. ఆరోగ్య సమస్య తీవ్రంగా ఉంటే ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సంపూర్ణ పోషణ అందిస్తున్నామన్నారు. ఎంపీడీఓ రమణమూర్తి, మరువాడ సర్పంచ్ జక్కంపూడి అచ్చిబాబు, ఎంపీటీసీ సభ్యుడు ఉప్పాడ అప్పన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు పిల్ల తాత, జక్కంపూడి బంగార్రాజు, గురువులు, కోటి, పాలం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహింబాద్‌లో..

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజల ఆరోగ్యానికి ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. ఇబ్రహింబాద్ గ్రామ సచివాలయం–1 పరిధిలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. 50 ఏళ్లు దాటిన వారి ఆరోగ్యంపై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, ఎస్ఎంపురం పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, తహసీల్దార్ సత్యనారాయణ, సర్పంచ్ సూర కృష్ణవేణి, ఎంపీటీసీ సభ్యుడు సూర వెంకన్న, పార్టీ నాయకుడు మురళీధర్‌బాబా పాల్గొన్నారు.


ఎచ్చెర్ల క్యాంపస్: ఇబ్రహింబాద్‌లో రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

విశాఖ వెళ్లి పింఛన్ అందజేత


రణస్థలం: విశాఖపట్నం వెళ్లి పింఛన్ అందిస్తున్న గ్రామ వలంటీర్ దేవి

రణస్థలం: మండలంలోని కొవ్వాడ గ్రామానికి చెందిన మత్స్యకారుడు అల్లిపల్లి సత్తిరాజు అనారోగ్యంతో విశాఖపట్నంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామ వలంటీర్ బుడురూ దేవి బుధవారం విశాఖపట్నం వెళ్లి పింఛన్ అందజేశారు.

ఆస్పత్రికి వెళ్లి..

ఎచ్చెర్ల క్యాంపస్: అల్లినగరం గ్రామ సచివాలయం–1 పరిధికి చెందిన వృద్ధుడు లోట్ల సూర్యనారాయణ శ్రీకాకుళం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామ వాలంటీర్ కోలా బుజ్జి బుధవారం ఆస్పత్రికి వెళ్లి వృద్ధాప్య పింఛన్ అందజేశారు.


ఎచ్చెర్ల క్యాంపస్: వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న గ్రామ వలంటీర్

ఘనంగా కాళిదాసు జయంతి వేడుకలు


కాళిదాసు చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న ప్రిన్సిపాల్ సురేఖ

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో బుధవారం మహాకవి కాళిదాసు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల సంస్కృత విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతికి చిహ్నమైన సంస్కృత భాష, సాహిత్యం భారతీయులను ప్రతిబింభిస్తున్నాయన్నారు. సంస్కృతి భాష సాహిత్యాన్ని అధ్యయనం చేసి తద్వారా నైతిక విలువలను పెంపొందించవలసిందిగా మహాకవి కాళిదాసు ఉద్బోధించారని చెప్పారు. ఈ సందర్భంగా సంస్కృత విభాగం అధిపతి ఓ.రామారావు సంస్కృత భాష విశిష్టతను, ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎంవీ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్‌కో ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.శ్రీనివాసపాత్రో, డాక్టర్ పి.జయపాల్ (ఫిజిక్స్), డాక్టర్ టి.చలమయ్య (జాగ్రఫీ), ప్రతిష్ట (హిస్టరీ), వరలక్ష్మి (టూరిజం), ఎం.శంకర్ (ఒరియా), ఎస్.చిరంజీవి (పాలిటిక్స్), విద్యార్థులు పాల్గొన్నారు.

సేవే లక్ష్యం


మాట్లాడుతున్న లక్ష్మణరావు

శ్రీకాకుళం కల్చరల్: సేవే సత్యసాయి సేవా సమితి లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు అన్నారు. నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న పెద్ద మందిరంలో సత్యసాయి 98వ జయంతి వేడుకల్లో భాగంగా షిర్డీసాయి, సత్యసాయి చిత్రపటాల ఆవిష్కరణ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో సేవా కార్యక్రమాలు సత్యసాయి సేవా సమితుల ద్వారా జరుగుతున్నాయన్నారు. ముందుగా నగర సంకీర్తన, గణపతి హోమం, గోపూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్ని లింగరాజు, పెద్దమందిరం నిర్మాణ దాత అందవరపు సంతోష్, మందిరం కన్వీనర్ కె.మురళీకృష్ణ, జోనల్ కన్వీనర్లు పప్పల నాగేశ్వరరావు, జిల్లా సేవా దళ్ సమన్వయకర్త సూర రామచంద్రరావు, టీఎస్ఎన్ మూర్తి, డాక్టర్ లోకనాథం సోమశేఖర్ అన్నపూర్ణ పథకం అధ్యక్షులు జి.రమణబాబు, సెక్రటరీ కిల్లాన ఫాల్గుణరావు, జయరాం గుప్త, వేణు, సూర్యనారాయణమూర్తి, గుడ్ల భానుమూర్తి, నాగభుషణం, మధు, అనురాధ, భూలక్ష్మి, సత్యవతి పాల్గొన్నారు.